

ప్రజా న్యూస్

నెటవర్క్

నిజం.. సమాజం.. ప్రజా కోసం.. || తెలుగు దినపత్రిక



తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక : 161,చీఫ్ ఎడిటర్ : వి.శివ కృష్ణ, వెల : 02,మంగళవారం , తేదీ :13-10-2026

విజయవాడలో దసరా ఉత్సవాలు.. భద్రతను సమీక్షించిన హోం మంత్రి



విజయవాడలో ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శరన్నవరాత్రుల ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నవరాత్రుల్లో దుర్గమ్మవారిని దర్శించుకునేందుకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పోటెత్తుతున్నారు.

విజయవాడ, అక్టోబర్12: నగరంలో ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శరన్నవరాత్రుల ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నవరాత్రుల్లో దుర్గమ్మవారిని దర్శించుకునేందుకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పోటెత్తుతున్నారు. మిగతా..2లో

పొన్నం ప్రభాకర్ సవాల్ కు రాంచందర్ రావు స్పందన



ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపుపై బీజేపీ, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం

ఓట్లు కోల్పోయిన వారిని ఆధారాలతో సహా మీ ముందుకే తెస్తానన్న పొన్నం

ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజనను అమలు చేయాలని రాంచందర్ రావు డిమాండ్

హైదరాబాద్: తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ మధ్య రాజకీయ వేడి రాజుకుంది. ఓటర్ల జాబితా సవరణలో పేర్ల తొలగింపు అంశంపై ఇరు పార్టీల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఈ క్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగ సవాల్ విసిరారు. ఓటర్ల జాబితాల సవరణపై బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఓట్ల తొలగింపుపై రాంచందర్ రావు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, "రాంచందర్ రావు తేదీ, సమయం ప్రకటిస్తే.. ఓటు హక్కు కోల్పోయిన వారిని ఆధారాలతో సహా ఆయన ముందుకే తీసుకొస్తాను" అని పొన్నం స్పష్టం చేశారు. మిగతా..2లో

ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్‌పై తెలంగాణ ప్రభుత్వం పునరాలోచన.. చార్జీల తగ్గింపుకు కసరత్తు



- ఆర్టీసీ-మెట్రో పాస్ చార్జీలపై సమీక్ష
- త్వరలో కొత్త ధరలు ప్రకటిస్తామన్న మంత్రి పొన్నం
- ధరలు భారంగా ఉన్నాయని ప్రజల నుంచి ఫిర్యాదులు

హైదరాబాద్: హైదరాబాద్‌లో ఇటీవల ప్రారంభించిన ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్ చార్జీలపై తెలంగాణ ప్రభుత్వం పునఃసమీక్ష చేయాలని నిర్ణయించింది. ప్రస్తుత ధరలు సామాన్యులకు భారంగా ఉన్నాయంటూ ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రస్తుతం రోజువారీ కామన్ పాస్‌కు రూ. 400 (మెట్రోకు రూ. 300, ఆర్టీసీకి రూ. 100), నెలవారీ పాస్‌కు రూ. 8,500 (మెట్రోకు రూ. 7,000, ఆర్టీసీకి రూ. 1,500) చొప్పున వసూలు చేస్తున్నారు. ఈ ధరల నిర్ణయంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన సూచన మేరకు,

ఈడీ, సీబీఐ సరిపోక ఈసీని వాడుకుంటున్నారు

కేంద్రంపై రేవంత్ రెడ్డి ఫైర్

- కేంద్ర ప్రభుత్వం ఈసీని దుర్వినియోగం చేస్తోందన్న సీఎం రేవంత్
- ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ పేరుతో బీజేపీ వ్యతిరేకుల ఓట్ల తొలగిస్తున్నారని ఆరోపణ
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈడీ, సీబీఐ, ఐటీ సంస్థలు సరిపోవన్నట్లుగా ఇప్పుడు మోదీ సర్కార్ ఎన్నికల కమిషన్‌ను (ఈసీ) కూడా దుర్వినియోగం చేస్తోందని ఆయన ఆరోపించారు. మిగతా..2లో

ప్రజల దాహం కంటే బీర్లే ముఖ్యమా?

ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్



- సింగూరు ప్రాజెక్టు నీటిని మళ్లిస్తున్నారని హరీశ్ రావు ఆరోపణ
- రాష్ట్రంలో కరెంట్ కోతలకు ప్రభుత్వ వైఫల్యమే కారణమన్న మాజీ మంత్రి
- కోట్ల మంది తాగునీటి అవసరాలను పట్టించుకోవడం లేదని విమర్శ

హైదరాబాద్: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కోట్ల మంది ప్రజల తాగునీటి అవసరాలను పక్కనపెట్టి, బీర్ ఫ్యాక్టరీలకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన... ప్రభుత్వం నీటి, విద్యుత్ నిర్వహణలో పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. సింగూరు ప్రాజెక్టు అంశాన్ని హరీశ్ రావు ప్రత్యేకంగా ప్రస్తావించారు. మరమ్మతుల పేరుతో ప్రాజెక్టు నుంచి 29 టీఎంసీల మిగతా..2లో

మోదీ సభలో '2029

విజయ్' ప్లకార్డులు



- మోదీ ప్రసంగంలో సీఎం విజయ్ పేరు ప్రస్తావించగానే సభలో ఉన్న విజయ్ అభిమానులు
- అధికారంలో ఉన్న బీజేపీ నాయకులు మరియు మద్దతుదారులు ఈ ఘటనపై ఏ విధంగా స్పందిస్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

ఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ పాల్గొన్న చెన్నై బహిరంగ

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను

ప్రధాని మోదీ కాపాడుతున్నారు

- ప్రధాని నరేంద్ర మోదీ, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ లక్ష్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు.
- జ్ఞానేశ్‌ను మోదీ కాపాడుతున్నారని విమర్శించారు.



ఢిల్లీ : భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను ప్రధాని నరేంద్ర మోదీ కాపాడుతున్నారని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. సుప్రీంకోర్టు వరకు ఇండియా కూటమి చేపట్టే పాదయాత్ర ఈ విషయాన్ని దేశం ముందు ఉంచుతుందని అన్నారు. ఓట్ల చోరీ ఆరోపణలు, ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసన గత నాలుగైదు రోజులుగా దిల్లీలో ఒక ప్రజా ఉద్యమంగా మారిందని తెలిపారు. గత 10-13 ఏళ్లుగా జరుగుతున్న ఈ ప్రతిఘటన, ఇప్పుడు ఒక పెద్ద ఉద్యమంగా మారుతోందన్నారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా కన్నాట్ ప్లేస్ నుంచి సుప్రీంకోర్టు వరకు ఇండియా బ్లాక్ పాదయాత్ర చేపట్టే ముందు దేశ రాజధాని దిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మిగతా..2లో

కనకదుర్గమ్మను దర్శించుకోనున్న రాష్ట్రపతి ముర్ము

మహిళలు, లఖ్‌పతి దీదీలతో విందు

- ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాల్లో మహాచండీ దేవి అలంకరణ రోజున రాష్ట్రపతి ముర్ము అమ్మవారిని దర్శించుకోనున్నారు.
- ఈ క్రమంలో రాష్ట్రపతి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సీఎస్ అధికారులను ఆదేశించారు.



ఢిల్లీ : విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో మహాచండీ దేవి అలంకరణ రోజున రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అమ్మవారిని దర్శించుకోనున్నారు. ఈ నెల 14వ తేదీన రాత్రి 7 గంటల 20 నిమిషాలకు ముర్ము ఆలయానికి చేరుకోనున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి పర్యటనకు సంబంధించి భద్రతా ఏర్పాట్లను ఆలయ అధికారులు పకడ్బందీగా చేపడుతున్నారు. ఇందులో భాగంగా కమిషనర్ రామచంద్రమోహన్ ఆధ్వర్యంలో చీఫ్ ఫెస్టివల్ అధికారి త్రినాధరావు పాలకమండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈఓ శీనానాయక్ పండితులతో సమావేశమయ్యారు. డీసీపీ కేజీవీ సరిత పర్యవేక్షణలో మిగతా..2లో

కాకినాడ సీఐఐ సదస్సులో రూ.4,256 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు



- కాకినాడ సీఐఐ సదస్సులో రూ.4,256 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయని మంత్రి లోకేశ్ తెలిపారు.
- ఈ పెట్టుబడులతో 14 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని అన్నారు.

అమరావతి కాకినాడ కేంద్రంగా గోదావరి జిల్లాల్లో పెట్టుబడుల జోరు పెంచేలా సీఐఐ ప్రాంతీయ సదస్సులో రూ.4,256 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయని

వెంకటాద్రి యాప్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

- తిరుమల భక్తుల కోసం 'వెంకటాద్రి' నావిగేషన్ యాప్ ప్రారంభం
- రూ.3,222 కోట్లతో తిరుపతిలో భారీ అభివృద్ధి పనులకు శ్రీకారం
- అలిపిరి వద్ద యాత్రికుల కోసం సమీకృత టౌన్‌షిప్‌కు శంకుస్థాపన
- మాస్టర్ ప్లాన్ రహదారులు, టీటీడీ ఉద్యోగుల లేఔట్ పనుల ప్రారంభం
- తిరుపతిని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం



అమరావతి : తిరుమల శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఓ శుభవార్త అందించింది. కొండపైకి వచ్చే యాత్రికులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా క్యూలైన్లు, వసతి గదులు, అన్నప్రసాద కేంద్రాలు వంటి ముఖ్యమైన ప్రదేశాలను సులభంగా చేరుకునేందుకు 'వెంకటాద్రి' పేరుతో ఒక నూతన నావిగేషన్ మొబైల్ అప్లికేషన్‌ను అందుబాటులోకి తెచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ఈ యాప్‌ను ఆవిష్కరించారు. ఈ యాప్ ప్రత్యేకత ఏమిటంటే, కొండపై ఇంటర్నెట్ సిగ్నల్ లేకపోయినా ఆఫ్‌లైన్, జీపీఎస్ విధానంలో పనిచేస్తుంది. తెలుగుతో సహా ఐదు భాషల్లో అందుబాటులో ఉన్న ఈ యాప్‌లో, భక్తులకు మార్గనిర్దేశం చేసేందుకు ఏఐ ఆధారిత 'గోవింద' వాయిస్ అసిస్టెంట్ సదుపాయం కూడా ఉంది. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సిబ్బంది లొకేషన్‌ను ట్రాక్ చేసే సౌకర్యం కల్పించారు. ఆపిల్ యాప్ స్టోర్, గూగుల్ ప్లే స్టోర్ల నుంచి దీనిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ వెంకటాద్రి యాప్‌ను ఆవిష్కరించిన సందర్భంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుపతి సమగ్రాభివృద్ధికి ఉద్దేశించిన మరిన్ని కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (తుడా), టీటీడీ సంయుక్తంగా చేపట్టనున్న రూ.3,222 కోట్ల విలువైన అభివృద్ధి పనులను సచివాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన తిరుపతిని ఒక ఆదర్శ ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

పవన్ కల్యాణ్ తొలి సినిమాకు 30 ఏళ్లు..

అల్లు అరవింద్ స్పెషల్ నోట్

- సినీ రంగంలో 30 ఏళ్ల పూర్తి చేసుకున్న పవన్ కల్యాణ్‌కు అల్లు అరవింద్ అభినందనలు
- మన మొదటి సినిమా విడుదలై 30 ఏళ్లు గడిచాయంటే ఆశ్చర్యంగా ఉందన్న అరవింద్
- పవన్ సినీ ప్రయాణం ఒక అద్భుతమైన ప్రస్థానమని కొనియాడిన ప్రముఖ నిర్మాత
- సినిమాలకు అతీతంగా సమాజం పట్ల పవన్‌కున్న విస్తృత దృష్టిని ప్రత్యేకంగా ప్రశంసించిన అరవింద్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సినీ పరిశ్రమలో 30 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రత్యేక లేఖను విడుదల చేశారు. పవన్ కల్యాణ్ సినీ ప్రస్థానం, ఆయన సామాజిక దృక్పథాన్ని ప్రశంసిస్తూ రాసిన ఈ లేఖ ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. "ప్రియమైన శ్రీ పవన్ కల్యాణ్ గారికి, మన ఇద్దరి కలయికలో వచ్చిన మొదటి సినిమా విడుదలై 30 సంవత్సరాలు పూర్తయిందని తెలిసి ఆశ్చర్యానికి,

మొదటి పేజి తరువాయి

కాకినాడ సీఐఐ సదస్సులో రూ.4,256 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు

మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఈ పెట్టుబడులతో 14 వేల మందికిపైగా ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉందని తెలిపారు. బ్లూ ఎకానమీ, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధిలో గోదావరి జిల్లాలు కీలక పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉన్నాయని లోకేశ్ స్పష్టం చేశారు. ఈ ప్రాంతంలోని పెట్టుబడి అవకాశాలను పారిశ్రామికవేత్తలకు పరిచయం చేయడమే లక్ష్యంగా కాకినాడలో ప్రాంతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విశాఖపట్నం నుంచి కాకినాడ వరకు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉందని చెబుతూ వేగవంతమైన నిర్ణయాలు, పారిశ్రామిక అభివృద్ధికి ఏపీని ఎంచుకోవాలని పెట్టుబడిదారులకు పిలుపునిచ్చారు. దీనికి సంబంధించిన వీడియోను మంత్రి లోకేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

విజయవాడలో దసరా ఉత్సవాలు.. భద్రతను సమీక్షించిన హోం మంత్రి

విజయవాడ వేదికగా ఈ దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్ 2.0తోపాటు జాతీయ సరస్ మేళా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులతో రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా విజయవాడ మోడల్ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌ను హోం మంత్రి సందర్శించారు. ఈ కంట్రోల్ రూమ్ పనితీరును మంత్రికి వారు వివరించారు. భక్తుల భద్రతకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 30 అధునాతన డ్యాష్ బోర్డుల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు. అలాగే భక్తుల రద్దిని పర్యవేక్షించేందుకు ఏఐ కెమెరాలు, డ్రోన్లు, ఏఎన్‌పీఆర్ సాంకేతికతను వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. దేవాలయంలో క్యూ లైన్లు, పార్కింగ్ ప్రదేశాలు, ఆర్టీసీ, రైల్వే ప్రయాణికుల రద్దీపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు వివరించారు. భక్తుల సౌకర్యార్థం నగరంలో 40 పార్కింగ్ పాయింట్లు ఏర్పాటు చేశామని మంత్రి అనితకు పోలీస్ అధికారులు తెలిపారు. ఈ సమీక్షలో డీసీపీలు షీరీన్ బేగం, కేజీవీ సరిత, కృష్ణ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ఈడీ, సీబీఐ సరిపోక ఈసీని వాడుకుంటున్నారు

ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అడ్డం పెట్టుకుని బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నవారి ఓట్లను తొలగించే బాధ్యతను చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు అప్పగించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. 1950లో ప్రజలకు ఓటు హక్కు కల్పించడానికి తీసుకొచ్చిన ఈ ప్రక్రియను, ఇప్పుడు బీజేపీ తన వ్యతిరేకుల ఓట్లను తొలగించడానికి వాడుకుంటోందని విమర్శించారు. ఈ చర్యల ద్వారా.. బీజేపీని వ్యతిరేకించే యువత, నిరుద్యోగులు, పేదలను లక్ష్యంగా చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు. ఈసీలోని మిగతా ఇద్దరు కమిషనర్లు ఎస్ఐఆర్ ప్రక్రియలోని లోపాలను వ్యతిరేకించారని, దీనివల్ల జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలు బయటపడ్డాయని రేవంత్ రెడ్డి తెలిపారు. అలాంటి అధికారిని తొలగించడానికి ప్రధాని నరేంద్ర మోదీకి అభ్యంతరం ఎందుకని ఆయన ప్రశ్నించారు. బీజేపీ మత, ప్రాంతీయ ప్రాతిపదికన ప్రజలను విభజించి, ధనవంతులు-బీజేపీ మద్దతుదారులు ఒకవైపు, పేదలు-గిరిజనులు-బీజేపీ వ్యతిరేకులు మరోవైపు అనేలా రెండు వర్గాలుగా చూస్తోందని ఆరోపించారు. ఈ పరిస్థితిని మరో స్వాతంత్ర్య సంగ్రామంగా అభివర్ణించిన రేవంత్, రాహుల్ గాంధీ చేపట్టిన 'జ్ఞానేశ్ కుమార్ గో బ్యాక్' ఉద్యమం దేశాన్ని కాపాడుతుందని అన్నారు. గతంలో జ్ఞానేశ్ కుమార్ నియామకాన్ని రాహుల్ గాంధీ వ్యతిరేకించిన విషయాన్ని కూడా ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

ప్రజల దాహం కంటే బీర్లే ముఖ్యమా? ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్

నీటిని ఖాళీ చేసి, పనులను అసంపూర్తిగా వదిలేశారని విమర్శించారు. ప్రస్తుతం ప్రాజెక్టులో కేవలం 3 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉన్నా, దానిని బీర్ ఫ్యాక్టరీలకు తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ చర్య వల్ల హైదరాబాద్, రంగారెడ్డి, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాల ప్రజల తాగునీటి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఫల్యాల వల్లే రాష్ట్రంలో కరెంట్ కోతలు పెరిగాయని, ప్రభుత్వ విధానాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని హరీశ్ రావు అన్నారు. ఎల్ నినో ప్రభావంపై ముందుగానే హెచ్చరికలు ఉన్నప్పటికీ, దేవాదుల, కల్వకుర్తి వద్ద నీటిని లిఫ్ట్ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, ఇది కృత్రిమ కరవుకు దారితీసిందని దుయ్యబట్టారు. మద్యం కంపెనీలకు నీటి కొరత రాకూడదని ఎక్సైజ్ మంత్రి వ్యాఖ్యానించడాన్ని ఆయన తప్పుపట్టారు.

ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్‌పై తెలంగాణ ప్రభుత్వం పునరాలోచన.. చార్జీల తగ్గింపుకు కసరత్తు

ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని చార్జీలను పునఃపరిశీలించాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం ప్రజారవాణా వ్యవస్థను బలోపేతం చేయడమేనని, ప్రజలపై అదనపు భారం మోపడం తమ లక్ష్యం కాదని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రయాణికుల అవసరాలు, ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, త్వరలోనే ఉన్నతాధికారులతో సమావేశమై అందరికీ అందుబాటులో ఉండేలా ధరలపై సరైన నిర్ణయం తీసుకుంటామని ఆయన వివరించారు. ఈ పథకం ద్వారా ప్రయాణికులకు మేలు చేకూరేలా చూస్తామని హామీ ఇచ్చారు.

మోదీ సభలో '2029 విజయ్' ప్లకార్డులు

సభలో ఊహించని దృశ్యాలు చోటుచేసుకున్నాయి. ప్రధాని మోదీ ప్రసంగిస్తున్న సమయంలో తమిళగ వెట్రి కజగం పార్టీకి చెందిన మద్దతుదారులు '2029 పీఎం విజయ్', 'ఇండియా ఫ్యూచర్ విజయ్' అంటూ రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ ఈలలతో హంగామా చేశారు. మోదీ ప్రసంగంలో సీఎం విజయ్ పేరు ప్రస్తావించగానే సభలో ఉన్న విజయ్ అభిమానులు ఒక్కసారిగా ఉత్సాహంతో ఈ ప్లకార్డులను నినాదాలతో హోరెత్తించారు. ఈ ఘటనకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ కావడంతో జాతీయ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది.

బీజేపీ వర్గాల్లో ఉత్కంఠ భవిష్యత్తు తమిళనాడు రాజకీయాలపై ప్రభావం

ప్రధాని వేదికపై ఉన్న సమయంలోనే విజయ్‌ను భావి భారత ప్రధానిగా అభివర్ణిస్తూ ఇలా ప్లకార్డులు పట్టుకోవడం తీవ్ర రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. పరిస్థితిని గమనించిన భద్రతా సిబ్బంది వెంటనే కలగజేసుకుని ప్లకార్డులను దించివేయించినప్పటికీ, విజయ్ మద్దతుదారులు కెమెరాల వైపు వాటిని చూపిస్తూ తమ మద్దతును తెలపడం విశేషం. అధికారంలో ఉన్న బీజేపీ నాయకులు మరియు మద్దతుదారులు ఈ ఘటనపై ఏ విధంగా స్పందిస్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి తమిళనాడు రాజకీయ సమీకరణాలు మరియు టీవీకే వ్యూహాలు ఎలాంటి మలుపులు తిరుగుతాయోనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

పొన్నం ప్రభాకర్ సవాల్ కు రాంచందర్ రావు స్పందన



ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సవరణ ప్రక్రియలో పొరపాట్లు జరిగితే సరిదిద్దాల్సింది పోయి, బీజేపీ నేతలు బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. మంత్రి పొన్నం సవాల్‌పై స్పందించిన రాంచందర్ రావు... ఓట్లు తొలగించబడినట్లు చెబుతున్న ఒక 10 మందిని ఎన్నికల సంఘం కార్యాలయానికి తీసుకురావాలని ప్రతి సవాల్ విసిరారు. ఇదే సమయంలో, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పథకాన్ని అమలు చేయని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కాగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకం నుంచి వైదొలగగా, రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరిగి ఫసల్ బీమా యోజనలో చేరాలని ఈ ఏడాది మార్చిలోనే నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. మొత్తంమీద, ఈ సవాళ్లు, ప్రతిసవాళ్లతో రాష్ట్రంలో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.

కనకదుర్గమ్మను దర్శించుకోనున్న రాష్ట్రపతి ముర్ము - మహిళలు, లఖ్‌పతి దీదీలతో విందు

మొదటి పేజి తరువాయి



రాష్ట్రపతి పర్యటన సన్నాహాలపై ట్రయల్ రన్ నిర్వహించారు. ప్రోటోకాల్ తప్పకుండా పాటించాలి : రాష్ట్రపతి ముర్ము పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 14, 15 తేదీల్లో రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని, నిమిషాల వారీగా నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పర్యటన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో సీఎస్ పలు ఆదేశాలు ఇచ్చారు. ఈ నెల 14వ తేదీ సాయంత్రం గన్నవరం విమానాశ్రయానికి చేరుకోనున్న రాష్ట్రపతి రాత్రి ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మను దర్శించుకోనున్నారు. 15న పున్నమి ఘాట్‌లో నిర్వహించే సరస్ మేళాలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. అనంతరం స్వయం సహాయక సంఘాల మహిళలు, లఖ్‌పతి దీదీలతో కలిసి విందులో పాల్గొని మధ్యాహ్నం గన్నవరం విమానాశ్రయం నుంచి దిల్లీకి తిరుగు ప్రయాణమవుతారు. రాష్ట్రపతి పర్యటనలో ఎలాంటి లోపాలకు తావులేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎస్ సాయిప్రసాద్ ఆదేశించారు. తెల్లవారుజామునుంచే భారీగా భక్తుల తాకిడి : ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి దసరా మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో రెండో రోజు అమ్మవారు గాయత్రీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజామునుంచే భక్తుల తాకిడి భారీగా ఉంది. క్యూలో నిల్చున్న భక్తులు అమ్మవారిని దర్శనం చేసుకుంటున్నారు. గాయత్రీ దేవిని పంచముఖాలు కలిగిన రూపంలో పూజిస్తారు. ఆ రూపంలో అమ్మవారిని దర్శించుకుంటే సకల సౌభాగ్యాలూ కలుగుతాయని పండితులు తెలిపారు.

వెంకటాద్రి యాప్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



తిరుపతి నగరంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూ.242 కోట్ల వ్యయంతో 20 కిలోమీటర్ల పొడవున తొమ్మిది మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణ పనులను కూడా ప్రారంభించారు. ఈ రహదారులు జాతీయ రహదారుల మధ్య అనుసంధానాన్ని మెరుగుపరచడంతో పాటు, తిరుచానూరు అమ్మవారి ఆలయానికి వెళ్లే భక్తులకు సౌకర్యవంతంగా ఉంటాయి.శ్రీవారి సేవలో నిరంతరం పనిచేసే టీటీడీ ఉద్యోగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని సీఎం తెలిపారు. ఇందులో భాగంగా 418 ఎకరాల్లో 5,192 మంది ఉద్యోగులకు ఇళ్ల స్థలాల లేఔట్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ఈ లేఔట్లలో అంతర్గత రహదారులు, డ్రైనేజీ, మంచినీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల కల్పనకు రూ.230 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఉద్యోగుల కుటుంబాలు సంతోషంగా ఉంటే, వారు మరింత అంకితభావంతో భక్తులకు సేవలందిస్తారని సీఎం అన్నారు.

సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

తిరుమల తరహా పవిత్రతను తిరుపతిలోనూ తీసుకురావాలని సీఎం అధికారులను ఆదేశించారు. తిరుపతిని కేవలం యాత్రా కేంద్రంగా కాకుండా ఆధ్యాత్మికత, పర్యావరణం, సాంకేతికత, విద్య, ఉపాధి, పర్యాటకంగా సమన్వయంతో అభివృద్ధి చేయాలన్నారు. నగరంలోని చెరువులను అనుసంధానించి సుందరీకరించాలని, 'వృక్షో గోవింద' కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. మెరుగైన మౌలిక సదుపాయాలతో తిరుపతిని వివాహ వేదికలకు, జాతీయ, అంతర్జాతీయ సదస్సులకు కేంద్రంగా మార్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ఎం.రవిచంద్ర, ఎమ్మెల్యేలు పులివర్తి నాని, ఆరణి శ్రీనివాసులు, తిరుపతి జిల్లా కలెక్టర్, తుడా అధికారులు వర్చువల్‌గా పాల్గొన్నారు.

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను ప్రధాని మోదీ కాపాడుతున్నారు

మొదటి పేజి తరువాయి



విలేకరుల సమావేశంలో రాహుల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. "కేంద్ర ప్రభుత్వం పెద్ద తప్పు చేస్తోంది. ఎందుకంటే కేంద్రం, ప్రధాని మోదీ కలిసి సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను కాపాడుతున్నారు. జ్ఞానేశ్ నేతృత్వంలోని ఈసీకి, ఓట్ల చోరీకి వ్యతిరేకంగా 'చలో దిల్లీ' చేపడతాం. అసలు దిల్లీని ఎందుకు జైల్లో పెట్టారు?. భారత ప్రజాస్వామ్యం, ఎన్నికల నిష్పక్షపాతాన్ని హత్య చేయడంపై మేము తీవ్ర ఆందోళనతో సీజేఐకి లేఖ రాశాం. సీజేఐ అందుకు స్పందించి పిటిషన్ దాఖలు చేయమని ఆదేశించారు. ఈరోజు ఇండియా బ్లాక్ నాయకులు, నేను కలిసి సుప్రీంకోర్టుకు వెళ్లి జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా పిటిషన్ దాఖలు చేస్తాం. ఓటు చోరీకి సీఈసీ జ్ఞానేశ్ సహకరిస్తున్నారు. తమ ఆందోళనకు ప్రజలు మద్దతు ఇస్తున్నారు. కచ్చితంగా 50 శాతం మంది పోలీసు సిబ్బంది మాకు మద్దతుగా నిలుస్తున్నారు. మేము చేస్తున్న పని సరైనదేనని, దీన్ని కొనసాగించాలని చెబుతున్నారు. ఒకవైపు పోలీసులు, , భారత ప్రజలు ఉంటే, మరోవైపు నరేంద్ర మోదీ, అమిత్ షా, అజిత్ ధోబాల్, జ్ఞానేశ్ కుమార్ ఉన్నారు."

రాహుల్ గాంధీ, లోక్‌సభలో విపక్ష నాయకుడు

దిల్లీని కోటలా మార్చేశారు : రాహుల్ గాంధీ

దేశ రాజధాని దిల్లీలో విధించిన ఆంక్షలపైనా రాహుల్ ప్రశ్నలు లేవనెత్తారు. ప్రజలు దిల్లీకి చేరుకోకుండా అడ్డుకుంటున్నారని, నగరాన్ని ఒక కోటలా మార్చేశారని ఆరోపించారు. దేశ రాజధాని నగరమైన దిల్లీ ఎందుకు దిగ్బంధనంలో ఉంది? అని ప్రశ్నించారు. ఎన్నికల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలకు సంబంధించి ఆధారాలు చూపాలని భారత రాష్ట్రపతి ప్రతిపక్షాన్ని కోరారని అన్నారు. అయితే ఆ తర్వాత వచ్చిన తిరస్కరణ రాష్ట్రపతి భవన్ నుంచి కాకుండా ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎం) నుంచి వచ్చిందని విమర్శించారు. దేశ రాజ్యాంగాన్ని యువత పవిత్రమైన గొంతుకగా అభివర్ణించారు. అలాగే పోలీసుల ఏర్పాటు చేసిన బారికేడ్లు, అణచివేత చర్యలను ఎదుర్కొనే విషయంలో ప్రజలు పట్టుదల ప్రదర్శించాలని కోరారు.

పవన్ కల్యాణ్ తొలి సినిమాకు 30 ఏళ్లు.. అల్లు అరవింద్ స్పెషల్ నోట్

మొదటి పేజి తరువాయి



దాదాపు షాక్‌కు గురయ్యాను. ఈ పరిశ్రమలో మీరు అద్భుతమైన ప్రయాణాన్ని సాగించారు. 30 ఏళ్ల పూర్తి చేసుకున్న మీకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు" అని అల్లు అరవింద్ తన లేఖలో పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ భవిష్యత్తును ఉద్దేశిస్తూ, "మీరు ఎంచుకున్న మార్గంలో మరిన్ని సంవత్సరాలు విజయం సాధించి, సంతృప్తికరమైన జీవితం గడపాలని నేను ఆకాంక్షిస్తున్నాను. అన్నింటికంటే ముఖ్యంగా, సినిమాలకు అతీతంగా సమాజం పట్ల మీకున్న విస్తృత దృష్టిని, మీరు చేస్తున్న సేవను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను" అని కొనియాడారు. చివరగా, "డియర్ కల్యాణ్, మరోసారి అభినందనలు. నా శుభాకాంక్షలు, ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయి" అని అల్లు అరవింద్ తన లేఖను ముగించారు. పవన్ కల్యాణ్ కథానాయకుడిగా పరిచయమైన "అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి" చిత్రానికి అల్లు అరవింద్ నిర్మాతగా వ్యవహరించిన విషయం తెలిసిందే. మూడు దశాబ్దాల క్రితం ప్రారంభమైన వారి ప్రొఫెషనల్ బంధాన్ని గుర్తుచేసుకుంటూ, నేడు పవన్ కల్యాణ్ ఒక నటుడిగానే కాకుండా ఉప ముఖ్యమంత్రిగా ప్రజాసేవలో ఉన్న తరుణంలో అల్లు అరవింద్ ఈ లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది. పవన్ కల్యాణ్, సుప్రియ యార్లగడ్డ జంటగా ఈవీవీ సత్యనారాయణ దర్శకత్వంలో వచ్చిన 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' చిత్రం 1996 అక్టోబరు 11న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ తొలి చిత్రంలో పవన్ నటనకు మంచి మార్కులే పడ్డాయి.

'కొత్త ఫారం-6ను సుప్రీంకోర్టు ఆమోదించలేదు'- ఈసీ ప్రకటనపై సీజేఐ ఆగ్రహం

బిహార్ సర్ అంశం విచారణలో కొత్త ఫామ్-6ను ఆమోదించామన్న వాదనపై తీర్పు ఇవ్వలేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. బిహార్ ఎస్ఐఆర్ విచారణలో కొత్త ఫామ్-6 అంశమే రాలేదన్న తెలిపింది.



ఢిల్లీ : బిహార్ ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐఆర్)కు అంశంలో కొత్త ఫామ్ -6పై ఎలాంటి తీర్పు ఇవ్వలేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తీర్పు వెలువరించినప్పుడు కొత్త ఫారం-6 అంశమే లేదని తెలిపింది. వివిధ రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఉపయోగిస్తున్న ఫామ్-6లో చేసిన మార్పులను అత్యున్నత న్యాయస్థానం ఆమోదించిందన్న ఈసీ చేసిన ప్రకటనపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దరఖాస్తులో మార్పులు ఎవరు చేశారో రికార్డులు పరిశీలించి తేలుస్తామని పేర్కొంది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీ, జస్టిస్ వి.మోహనతో కూడిన ధర్మాసనం సోమవారం బిహార్ ఎస్ఐఆర్‌కు సంబంధించిన పిటిషన్‌పై విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, ఫామ్-6కు సుప్రీంకోర్టు ఆమోదం తెలిపిందని ఎన్నికల సంఘం పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. ఓటర్ల నమోదు ప్రక్రియలో ఈసీ ఏకపక్ష నిర్ణయాలపై చర్యలకు ఆదేశించాలని కోరారు. దీనిపై స్పందించిన జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, కొత్త ఫామ్-6పై ఎలాంటి న్యాయ నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. బిహార్ ఎస్ఐఆర్ వ్యవహారంపై గతంలో విచారణ జరిపినప్పుడు కొత్త ఫామ్-6 అంశం తమ ముందుకు రాలేదని ఆయన పేర్కొన్నారు. బిహార్ ఎస్ఐఆర్ అంశంలో మేలో సుప్రీంకోర్టు తీర్పును వెలువరించింది. ఆ తీర్పులో ఫామ్-6ను ఎస్ఐఆర్ ధ్రువీకరణ ప్రక్రియకు మార్గదర్శకంగా పేర్కొంది. అప్పట్లో బిహార్‌లో ఉపయోగించిన ఫామ్ -6 పత్రాల పరిశీలనకు ఒక విధానాన్ని నిర్దేశిస్తోందని వివరించింది. ధ్రువీకరణ ప్రక్రియకు ఎలాంటి మార్గదర్శకాలు లేకుండా పూర్తిగా అధికారుల వ్యక్తిగత నిర్ణయాలపై వదిలేయడం ఆచరణ సాధ్యం కాదని, 1960 నాటి ఓటర్ల నమోదు నిబంధనల ప్రకారం రూపొందించిన ఫామ్-6, ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 21(2) కింద చేపట్టే ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియకు అనుగుణంగా ఉండాలని ఆ తీర్పులో పేర్కొన్నారు.

ఎన్నికల సంఘం ప్రకటనపై చర్చ

2026 సెప్టెంబర్ 26న ఎన్నికల సంఘం ఒక ప్రకటనను విడుదల చేసింది. అందులో బిహార్ ఎస్ఐఆర్‌కు సంబంధించి 2026 మేలో ఇచ్చిన తీర్పులో ఫామ్ -6లోని ప్రకటనను సుప్రీంకోర్టు సమర్థించినట్లు పేర్కొంది. దాని ప్రకారం, కొత్తగా ఓటరుగా నమోదు కావాలనుకునే వ్యక్తులు గతంలో నిర్వహించిన ఎస్ఐఆర్ ఓటర్ల జాబితాలతో తమకు ఉన్న సంబంధాన్ని వివరించే అదనపు డిక్లరేషన్‌ను సమర్పించాల్సి వచ్చింది. దరఖాస్తుదారులు తాము, తమ తల్లిదండ్రులు లేదా తాతముత్తాతలు గత ఎస్ఐఆర్ ఓటర్ల జాబితాల్లో నమోదై ఉన్నారా? అనే వివరాలు వెల్లడించాలి. ఈ వివరాల ద్వారా పాత ఓటర్ల జాబితాలతో అనుసంధానాన్ని గుర్తించే ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని సందర్భంగా పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, ఫామ్-6కు సుప్రీంకోర్టు ఆమోదం తెలిపిందని ఎన్నికల సంఘం పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. ఓటర్ల నమోదు ప్రక్రియలో ఈసీ ఏకపక్ష నిర్ణయాలపై చర్యలకు ఆదేశించాలని కోరారు. దీనిపై స్పందించిన జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, కొత్త ఫామ్-6పై ఎలాంటి న్యాయ నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. బిహార్ ఎస్ఐఆర్ వ్యవహారంపై గతంలో విచారణ జరిపినప్పుడు కొత్త ఫామ్-6 అంశం తమ ముందుకు రాలేదని ఆయన పేర్కొన్నారు. బిహార్ ఎస్ఐఆర్ అంశంలో మేలో సుప్రీంకోర్టు తీర్పును వెలువరించింది. ఆ తీర్పులో ఫామ్-6ను ఎస్ఐఆర్ ధ్రువీకరణ ప్రక్రియకు మార్గదర్శకంగా పేర్కొంది. అప్పట్లో బిహార్‌లో ఉపయోగించిన ఫామ్ -6 పత్రాల పరిశీలనకు ఒక విధానాన్ని నిర్దేశిస్తోందని వివరించింది. ధ్రువీకరణ ప్రక్రియకు ఎలాంటి మార్గదర్శకాలు లేకుండా పూర్తిగా అధికారుల వ్యక్తిగత నిర్ణయాలపై వదిలేయడం ఆచరణ సాధ్యం కాదని, 1960 నాటి ఓటర్ల నమోదు నిబంధనల ప్రకారం రూపొందించిన ఫామ్-6, ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 21(2) కింద చేపట్టే ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియకు అనుగుణంగా ఉండాలని ఆ తీర్పులో పేర్కొన్నారు.డం తప్పనిసరి చేశారు. ఈ ప్రక్రియను పూర్తి చేయకుండా ఫామ్-6 దరఖాస్తులను సమర్పించలేని పరిస్థితి ఏర్పడింది. ఈ మార్పులపై పిటిషనర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై అక్టోబర్ 5న విచారణ సందర్భంగా కూడా ప్రధాన న్యాయమూర్తి ఈ అంశంపై స్పందించారు. వివిధ రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎన్నికల సంఘం ఉపయోగిస్తున్న ఫామ్-6లో చేసిన మార్పులను తాము ఆమోదించలేదని తెలిపింది. ఫామ్-6 అనేది 1960 నాటి ఓటర్ల నమోదు నిబంధనల షెడ్యూల్‌లో పొందుపరిచిన చట్టబద్ధమైన పత్రం. ఇందులో మార్పులు చేయాలంటే తగిన చట్టపరమైన ప్రక్రియను అనుసరించాల్సి ఉంటుందని పిటిషన్‌లో వాదించారు. ఏకపక్షంగా పరిపాలనా నిర్ణయాల ద్వారా ఇటువంటి మార్పులు చేయడంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి.

ప్రజా న్యూస్ నెట్‌వర్క్
నిజం.. సమాజం.. ప్రజా కోసం.. తెలుగు దినపత్రిక

నీటి సమస్యల పరిష్కారం, కొత్త పైప్‌లైన్ ఏర్పాటు అంశాలపై చర్చించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





ఉప్పల్ ప్రతినిధి కె శివ కుమార్ అక్టోబర్ 12 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్) :

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో నెలకొన్న నీటి సమస్యల పరిష్కారం, ప్రజలకు మెరుగైన తాగునీటి సరఫరా అందించడంతో పాటు కొత్త పైప్‌లైన్‌ల ఏర్పాటు అంశాలపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంబంధిత అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా జలమండలి ఈడీ పంకజ , జీఎం సంతోష్ , ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిసి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఎదురవుతున్న నీటి సరఫరా సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, అవసరమైన ప్రాంతాల్లో కొత్త పైప్‌లైన్‌ల ఏర్పాటు కోసం తగిన చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ప్రజలకు నిరంతరాయంగా, సక్రమంగా తాగునీరు అందించేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. నియోజకవర్గ ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

ఉద్యోగుల హక్కుల కోసం సమిష్టిగా పోరాడుతా

:టీఎన్‌జీవోస్ అసోసియేట్ అధ్యక్షుడు ఉప్పరి సురేష్



సదాశివపేట మండలం అక్టోబర్ 10 : ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి అనిల్ కుమార్..

ఉద్యోగుల హక్కుల కోసం సమిష్టిగా పోరాడుతానని సదాశివపేట యూనిట్ తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ (టీఎన్‌జీవోస్) అసోసియేట్ అధ్యక్షుడు ఉప్పరి సురేష్ తెలిపారు. శనివారం సదాశివపేటలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఉద్యోగులందరినీ కలుపుకొని సమిష్టిగా పోరాడుతూ, వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. యూనియన్‌ను మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర, జిల్లా నాయకత్వం సూచనలు, సలహాలకు అనుగుణంగా ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పని చేస్తానని స్పష్టం చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, వారి హక్కుల సాధన కోసం నిరంతరం అందుబాటులో ఉంటానని ఉప్పరి సురేష్ తెలిపారు. తనపై నమ్మకంతో అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యే అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్, ప్రధాన కార్యదర్శి ముజీబ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం.డీ.జావీద్ అలీ, జిల్లా ప్రధాన కార్యదర్శి వి.రవి, అసోసియేట్ అధ్యక్షులు కాసిని శ్రీకాంత్, వెంకట్ రెడ్డిలకు ఉప్పరి సురేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

హుజూర్‌నగర్‌లో లారీలకు దారి ఏది?

సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి!

బోర్డులు లేక డ్రైవర్లకు ఇబ్బందులు.. ముందుగా దారి చూపి, తర్వాతే నిబంధనలు అమలు చేయాలి

ఇతర రాష్ట్రాల వాహనదారులకూ స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలి.. అధికారులకు ప్రజల విజ్ఞప్తి

హుజూర్‌నగర్ మండలం, అక్టోబర్ 12, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్ :

హుజూర్‌నగర్ పట్టణంలోకి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే లారీ డ్రైవర్లు బైపాస్ మార్గాల గురించి తెలియక ప్రధాన రహదారుల గుండా పట్టణంలోకి వస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. రహదారి స్పష్టంగా కనిపిస్తున్నా, ఏ దారిలో వెళ్లాలి, భారీ వాహనాలు ఎటువైపు మళ్లాలి అనే సూచనలు లేకపోవడంతో డ్రైవర్లు అయోమయానికి గురవుతున్నారు. అందువల్ల ముందుగా సరైన మార్గసూచికలు ఏర్పాటు చేయడం అత్యవసరమని ప్రజలు కోరుతున్నారు.


బోర్డు కనిపించాలి.. బైపాస్ దారి ముందే తెలియాలి!

ఆంజనేయస్వామి గుడి సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డు, చింతల బజార్ మార్కెట్ యార్డు, సీతారాంపురం కాలనీ, లింగగిరి బైపాస్ ఈద్గా సమీపంలో పెద్ద అక్షరాలతో స్పష్టమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. పట్టణంలోకి భారీ వాహనాల ప్రవేశంపై ఏవైనా ఆంక్షలు ఉంటే వాటిని ముందుగానే తెలియజేయాలి. ఇతర రాష్ట్రాల డ్రైవర్లకు కూడా అర్థమయ్యేలా దిశా సూచనలు, హెచ్చరికలు ఏర్పాటు చేయాలి.

ముందుగా మార్గం చూపండి.. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోండి!

సూచిక బోర్డులు లేని చోట దారి తెలియక పట్టణంలోకి వచ్చిన వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. అయితే తనిఖీలు, జరిమానాల విషయంలో పారదర్శకత ఉండాలని ప్రజలు కోరుతున్నారు. పోలీస్, మున్సిపల్ అధికారులు సమన్వయంతో సమస్యను పరిష్కరించి, ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అందోల్‌జోగిపేటలో కొండెక్కిన పూల ధరలు పండుగ సీజన్, వర్షాభావంతో సామాన్యులపై భారం



ప్రజా న్యూస్ అక్టోబర్ 12 అందోల్ ప్రతినిధి (మహమ్మద్ అభేద్)

బతుకమ్మ పండుగ సీజన్ మొదలవడంతో అందోల్, జోగిపేట ప్రాంతాల్లో పూల ధరలు ఒక్కసారిగా పెరిగాయి. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ పూల పండుగ కోసం మహిళలు బతుకమ్మలను అలంకరించేందుకు పెద్దఎత్తున పూలు కొనుగోలు చేస్తుండటంతో మార్కెట్లలో విపరీతమైన డిమాండ్ ఏర్పడింది.మరోవైపు వర్షాలు సరిగా కురవకపోవడం, ఎండల తీవ్రత వల్ల పూల దిగుబడి తగ్గింది. డిమాండ్‌కు తగినంత సరకు మార్కెట్‌కు రాకపోవడంతో ధరలు అమాంతం పెరిగాయని స్థానిక వ్యాపారులు చెబుతున్నారు. హైదరాబాద్‌లోని గుడిమల్కాపూర్ మార్కెట్‌లో బంతిపూలు కిలో రూ.100 నుంచి రూ.150 వరకు, చామంతి పూలు కిలో రూ.300 నుంచి రూ.400 వరకు పలుకుతున్నాయి. అక్కడి నుంచి పూలు తెచ్చి విక్రయించే అందోల్, జోగిపేట చిరు వ్యాపారులు రవాణా ఖర్చులు కలుపుకొని మరింత ఎక్కువ ధరకు అమ్మాల్సి వస్తోందని అంటున్నారు.పండుగ ఖర్చులు ఇప్పటికే భారంగా ఉన్న వేళ, పూల ధరలు కూడా పెరగడంతో సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మరోవైపు పంట తక్కువగా పండటంతో స్థానిక రైతులకు కూడా ఆశించిన లాభం దక్కడం లేదని తెలుస్తోంది.

రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతుగా సంగారెడ్డిలో జగ్గారెడ్డి భారీ ర్యాలీ

ఓటు చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ శ్రేణులు ప్రజల్లో అవగాహన కల్పించాలి: జగ్గారెడ్డి

(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 12 ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్:

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతుగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సోమవారం సంగారెడ్డి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఐబీ గెస్ట్‌హౌస్ నుంచి ఓల్డ్ బస్టాండ్‌లోని అంబేద్కర్ చౌక్ వరకు సాగిన ర్యాలీలో నిర్మలా జగ్గారెడ్డితో పాటు వేలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ, దేశంలో ఓటు చోరీ జరుగుతోందని, బీజేపీ ప్రజల ఓటు హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. ప్రజల ఓటు హక్కుల పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు ప్రజలందరూ మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ అంశంపై ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కనీసం పది మందికి అవగాహన కల్పించాలని కోరారు. జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు రాహుల్ గాంధీ పోరాటం కొనసాగిస్తానని ప్రకటించారని, ఆయన డిమాండ్ నెరవేరే వరకు సంగారెడ్డిలోనూ తమ నిరసనలు కొనసాగుతాయని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.





కరెంట్ కోతలను అరికట్టాలి

రైతు సంగం జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి జయరాజు



(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 12: ప్రజా న్యూస్ నెట్వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

సంగారెడ్డి జిల్లాలో కరెంట్ కోతలను వెంటనే అరికట్టాలనీ తెలంగాణ రైతు సంగం జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు తెలంగాణ రైతుసంగం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సంగీత గారికి, విద్యుత్ యస్. ఈ కార్యాలయం లో ఇంచార్జ్ యస్. ఓ .విరస్వామి కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా లో కరెంట్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే కరెంట్ కోతలను అరికట్టి పూర్తి స్థాయిలో కరెంట్ ఇవ్వాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వరి పంట ఎండిపోతుందని అన్నారు. తక్షణం లోవోల్టేజ్ కరెంటు కోతలు అరికట్టాలని డిమాండ్ చేశారు. రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం రైతు సంగం జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్, నాయకులు నర్సింగ్ రావు,శ్రీనివాస్, రాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రూ.13.5 కోట్లతో సోమేశ్వర ఆలయ పునర్నిర్మాణం

- వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పనులు పూర్తి చేయడమే లక్ష్యం

అనంతసాగరం అక్టోబర్ 12 ప్రజాన్యూస్ నెట్ వర్క్, రిపోర్టర్. యు. ప్రవీణ్ కుమార్

సోమశిల జలాశయం వద్ద ఉన్న పురాతన సోమేశ్వర ఆలయ పునర్నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గతంలో సంభవించిన భారీ వరదలతో తీవ్రంగా దెబ్బతిన్న ఆలయాన్ని తిరిగి పూర్వ వైభవానికి తీసుకువచ్చేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

మంత్రి ఆనం తమ శాఖ నుంచి నిధులు విడుదల చేయడంతో పునర్నిర్మాణ పనులు మరింత వేగవంతమయ్యాయని ఆలయ ఈవో ప్రసాద్ తెలిపారు.సుమారు రూ.13.5 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ పనులను వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. వరదల కారణంగా దెబ్బతిన్న ఆలయాన్ని పునరుద్ధరించి, దాని ప్రాచీన నిర్మాణ ప్రాధాన్యాన్ని కాపాడటంపై దృష్టి సారించారు. పనులు నిర్దిష్ట గడువులోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

సోమశిల ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచిన సోమేశ్వర ఆలయ పునర్నిర్మాణం పూర్తయితే ఆలయ ప్రాంగణం కొత్త రూపును సంతరించుకోనుంది. దీంతో ఆలయానికి పూర్వ వైభవం తిరిగి రావడంతో పాటు భక్తులకు మరింత మెరుగైన వాతావరణం అందుబాటులోకి రానుంది. భారీ వ్యయంతో చేపట్టిన ఈ పనులు నిర్దేశిత గడువులోగా పూర్తవుతాయా అన్నది రానున్న కాలంలో తేలనుంది.



విషాదంలో ఉన్న కుటుంబానికి భరోసా ఇచ్చిన నాగార్జున సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్



గుర్రంపోడు (శీష్-12ప్రజా న్యూస్ రిపోర్టర్)

గుర్రంపొడు మండలం, కాల్వపల్లి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి పార్వతమ్మ గారు ఇటీవల మరణించడం వలన వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ పరామర్శించారుఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ధనుంజయ, మాజీ ఎంపీపీ సామల బొజ్జయ్య, సర్పంచ్ చెవ్వు రమేష్, మాజీ సర్పంచ్ కామల్ల నరసింహ, ఉపేందర్ రెడ్డి, పిఎస్ ఎస్ఎస్ వైస్ చైర్మన్ కవెంకన్న గౌడ్,కామల్ల రాములు, వెలుగు శంకర్,దోటి గణేష్, ఉప సర్పంచ్ పర్సనబోయిన వెంకన్న పర్వత్ రెడ్డి, కొండపల్లి గిరి, పంగ పరమేష్, రవీందర్ రెడ్డి, కుందారపు గిరి,కట్టబోయిన రాంబాబు, సంకటగిరి, వెంకటయ్య, పగిళ్ల భాస్కర్, మామిడి శేఖర్, రమేష్, బొల్లం నరసింహ, బొల్లం నరేష్, నాగరాజు, సుధాకర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల నుంచే పార్టీ బలోపేతానికి కృషి

- పిలుపునిచ్చిన రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్ రెడ్డి



గుర్రంపోడు (శీఖ్ -12 ప్రజా న్యూస్ రిపోర్టర్)

బీఆర్ఎస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిజిఆర్ పిలుపునిచ్చారు. పిజిఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య సమావేశంలో గుర్రంపోడు మండలానికి చెందిన పలువురు నాయకులు, పార్టీ ఉద్యమకారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ ప్రస్తుత పరిస్థితులు, ప్రజా సమస్యలు, కార్యకర్తల పాత్ర, రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసే అంశాలపై విస్తృతంగా చర్చించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి అనేక ప్రజా సమస్యలపై పోరాడిన పార్టీ అని, పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు అండగా నిలవాల్సిన బాధ్యత నాయకులపై ఉందని నాయకులు పేర్కొన్నారు.గ్రామస్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలు సంకల్పించారు.ఈ సమావేశంలో గుర్రంపోడు మండల నాయకులు మునుకుంట్ల రాజేష్ రెడ్డి, వేముల యాదయ్యతో పాటు చేపూరు గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ సంకటి సందీప్, బీఆర్ఎస్ ఉద్యమకారుడు మారపల్లి యాదయ్య, పుట్టపాక వెంకన్న, కట్టబోయిన అశోక్, పవన్, వినయ్, లాల్ తదితరులు పాల్గొన్నారు.పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు సాగుతూ బీఆర్ఎస్‌ను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని నాయకులు పేర్కొన్నారు.

ఆందోళనకరంగా సోమశిల జలాశయంలో అక్రమ వేట

- మాయమవుతున్న స్థానిక మత్స్యకారుల వలలు బుట్టలు


- బడా వ్యాపారస్తుల కాసుల కక్కుర్తికి అధికారులు అమ్ముడుపోతున్నారా

- వందలాదిగా చోరబడిన లైసెన్స్ లేని ముఠాలు రోడ్డున పడుతున్న స్థానికుల జీవనాధారం

అనంతసాగరం అక్టోబర్ 13 ప్రజాన్యూస్ నెట్ వర్క్ రిపోర్టర్, యు. ప్రవీణ్ కుమార్ :

నెల్లూరు జిల్లాలోని సోమశిల జలాశయం ఇప్పుడు అక్రమార్కులకు కాసుల కురిపించే అడ్డాగా మారుతోంది. జలాశయాన్ని నమ్ముకుని దశాబ్దాలుగా జీవనం సాగిస్తున్న స్థానిక మత్స్యకారుల పొట్ట గొడుతూ, బడా వ్యాపారస్తులు అనధికారికంగా సాగిస్తున్న అక్రమ చేపల వేట ఇక్కడ కలకలం రేపుతోంది.ప్రభుత్వం నుంచి అధికారికంగా లైసెన్స్ పొందిన స్థానిక మత్స్యకారులు రోజువారీ వేట కోసం జలాశయంలో అమర్చుకుంటున్న వలలు, బుట్టలు రాత్రికి రాత్రే మాయమవుతుండటం స్థానికంగా తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. బయటి ప్రాంతాల నుండి వచ్చిన అక్రమ వేటగాళ్లు స్థానికుల వలలను దొంగలిస్తున్నారని తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి.నిబంధనల ప్రకారం స్థానికులకు మాత్రమే లైసెన్స్ పొంది ఇక్కడ వేటాడే హక్కు ఉన్నప్పటికీ, ప్రస్తుతం వందల సంఖ్యలో లైసెన్స్ లేని వ్యక్తులు జలాశయంలో యథేచ్ఛగా వేట సాగిస్తున్నారు. ఇతర జిల్లాల మరియు ఇతర రాష్ట్రాల నుంచి బడా వ్యాపారస్తులు ఇక్కడికి మత్స్యకారులను రప్పించి, నిషేధిత అలివి వలలు ఉపయోగిస్తూ చిన్న చేప పిల్లలతో సహా మత్స్య సంపదను సర్వనాశనం చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మత్స్యశాఖ మరియు సంబంధిత క్షేత్రస్థాయి అధికారులు ఈ అక్రమాలను అరికట్టడంలో ఘోరంగా విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. బడా వ్యాపారస్తులు ఇచ్చే మామూళ్లకు కొందరు అధికారులు అమ్ముడుపోవడం వల్లే, ఇదంతా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. పత్రికలలో వార్త కథనాలు వచ్చినప్పుడు మాత్రమే

నామమాత్రపు తనిఖీలతో సరిపెడుతున్నారే తప్ప శాశ్వత చర్యలు తీసుకోవడం లేదని మత్స్యకారులు మండిపడుతున్నారు.తమ జీవనోపాధిని దెబ్బతీస్తున్న లైసెన్స్ లేని ముఠాలను తక్షణమే అరికట్టాలని, తమ వలల దొంగతనాలపై విచారణ జరిపించాలని స్థానిక మత్స్యకారులు డిమాండ్ చేస్తున్నారు.



ఉన్నతాధికారులు స్పందించి అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు, జలాశయం వద్ద గస్తీ పెంచి మత్స్య సంపదను, స్థానిక మత్స్యకారుల హక్కులను కాపాడాలని కోరుతున్నారు.

శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో రూ.43.50 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

- జి.ఐ. ప్రొఫైల్ షీట్ షెడ్ నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి

శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం అక్టోబర్ 12 : ప్రజా న్యూస్ నెట్‌వర్క్, విశాఖపట్నం స్టాఫ్ రిపోర్టర్, పీ.ఎం. నాయుడు.





దక్షిణ నియోజకవర్గ పరిధిలోని బురుజుపేటలో ఉన్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ పరిసరాల్లో రూ.43.50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ శ్రీకారం చుట్టారు.

ఈ సందర్భంగా జి.ఐ. ప్రొఫైల్ షీట్ షెడ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ఆలయ పరిసరాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఈ పనులు చేపట్టనున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీమతి శోభారాణి ఆలయ చైర్మన్ శ్రీ కందుల నాగరాజు, పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

»»SIR గో బ్యాక్!“

- “సి.ఇ.సి (CEC) రాజీనామా చేయాలి!“

- “ఓటు దొంగతనం నశించాలి!“ / “ఓటు చోరీ బంద్ చేయాలి!“

(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 12: ప్రజా న్యూస్ నెట్‌వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

ఈ రోజు భారత జాతీయ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తుతం లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు Leader of the Opposition ` LoP) , శ్రీ రాహుల్ గాంధీ గారికి మద్దతుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు (ఖాజజ) రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గారి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి పర్యవేక్షణలో ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ యొక్క ఆఫీస్ బేరర్స్, ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, చలో ఢిల్లీ అనే కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అందులో భాగంగా సంగారెడ్డి జిల్లా తరపున జిల్లా అధ్యక్షులు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి గారు , నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి గారు మరియు (ఖాజజ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంతకృష్ణ గారు, ఎస్సీ సెల్ చైర్మన్ గంగారం శ్రీహరి గారు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం న్యూఢిల్లీలోని బారఖంబా అనే ప్రదేశం లో సుమారు (I.N.D.I.A)కూటమికి సంబంధించిన లక్ష మంది కాంగ్రెస్ సైనికులతో జరిగింది.

ఇందులో ముఖ్య ఉద్దేశం (CEC) చీఫ్ కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ గారు సస్పెండ్ కావాలి, అతను అరెస్ట్ కావాలి . ప్రధానమంత్రి మోడీ చేసే అరాచకము అణిచివేయాలి , అమిత్ షా డౌన్ డౌన్ అని నినాదాలతో ఈ లక్ష మంది కార్యకర్తలు ఈరోజు పెద్ద ఎత్తున న్యూ ఢిల్లీలో నిరసన చేపట్టడం జరిగింది. ఇది మా నాయకులు ఖాజజ వర్కింగ్ ప్రెసిడెంట్ , TGIIC మాజీ చైర్పర్సన్ నార్మల్ జగ్గారెడ్డి గారి ఆదేశాలతో చలో ఢిల్లీ కార్యక్రమం లో



(TPCC) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంతకృష్ణ గారు, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గంగేరి శ్రీహరి పాల్గొన్నారు ..

హుజూర్‌నగర్‌లో ఘనంగా సిద్ధి వినాయక పాలకేంద్రం ప్రారంభం

పాలకేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్

పాలకేంద్రం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించిన చైర్మన్

హుజూర్‌నగర్ మండలం, అక్టోబర్ 12, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్ అబ్దుల్ రజాక్ :



హుజూర్‌నగర్ పట్టణంలోని 10వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సిద్ధి వినాయక పాలకేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సోమగాని కృష్ణ గౌడ్, బత్తిని స్పందన ఆయనను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వైద్యులు, ప్రముఖులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పాలకేంద్రం దినదినాభివృద్ధి చెందుతూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించి మంచి పేరు సంపాదించాలని చైర్మన్ ఆకాంక్షించారు. నూతన పాలకేంద్రం విజయవంతంగా అభివృద్ధి చెందాలని హాజరైన ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

నూతనంగా 6.70 లక్షల వ్యయంతో శాంక్షన్ అయిన మంజీరా లైన్ పనులకు శంకుస్థాపన..

బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి

కుత్బుల్లాపూర్. అక్టోబర్. 12 ప్రజా న్యూస్ నెట్‌వర్క్ ..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి ఎం.ఎన్. రెడ్డి నగర్ ఫేస్ -1లో రూ.6.70 లక్షల వ్యయంతో నూతనంగా హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ వాటర్ వర్క్స్ కుత్బుల్లాపూర్ వార్డ్ ద్వారా శాంక్షన్ అయిన మంజీరా లైన్ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం లో కాలనీ వాసులతో కలిసి పాల్గొని మంజీరా లైన్ పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించి కాలనీలోని ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, తాగునీటి సరఫరాలో ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించి, ప్రజలకు సౌకర్యవంతమైన నీటి సరఫరా



అందించడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కాలనీల అభివృద్ధికి, స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగడం అవసరమని పేర్కొన్న

ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు సంపత్ గౌడ్,ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,కోశాధికారి కరుణాకర్ రెడ్డి, సహా కోశాధికారి బాపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బిక్షపతి గౌడ్, విజయ్,నార్లకంటి దుర్గయ్య,పెద్దింటి సాయిలు,నర్సింహ రెడ్డి,కర్నె శ్యామ్,సతీష్ చక్రవర్తి,విట్టల్,శంకర్,శ్రావణ్ బోస్,శివ కృష్ణ నాగేశ్వరరావు వెంకటేష్, శ్రీనివాస్,చిదంబర శాస్త్రి,రాజేష్,ఎల్లా గౌడ్,ప్రసాద్, వినోద్ రెడ్డి, సత్య రామ్,కాశీనాథ్,శివ,వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఏషియన్ మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో రామారావు ప్రతిభ

200 మీటర్ల ఫ్రీస్టైల్‌లో నాలుగో స్థానం సాధించిన ముక్త్యాల వాసి

అంతర్జాతీయ పోటీల్లో భారత్‌కు ప్రాతినిధ్యం

జగ్గయ్యపేట మండలం, అక్టోబర్ 12, ప్రజా న్యూస్ నెట్‌వర్క్ :



బెంగళూరులో అక్టోబర్ 4 నుంచి 10 వరకు నిర్వహించిన రెండో ఏషియన్ మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్2026లో ముక్త్యాల గ్రామానికి చెందిన యండ్రాతి రామారావు ప్రతిభ చాటారు. 200 మీటర్ల ఫ్రీస్టైల్ స్విమ్మింగ్ పోటీలో భారత్ తరఫున పాల్గొని నాలుగో స్థానం సాధించారు. ఈ పోటీల్లో భారత్‌తో పాటు శ్రీలంక, జపాన్, మలేషియా, ఇరాన్, చైనా, థాయిలాండ్ తదితర దేశాల క్రీడాకారులు పాల్గొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన రామారావును గ్రామస్థులు, క్రీడాభిమానులు అభినందిస్తున్నారు.

ఓట్ల తొలగింపును నిలిపివేయాలి: బేరం మల్లేష్

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలి.. SIR ప్రక్రియను నిలిపివేయాలి

(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 12 ప్రజా న్యూస్ నెట్‌వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

దేశంలో ఓట్ల తొలగింపునకు కారణమైన కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే తొలగించాలని, ూ×= ప్రక్రియను నిలిపివేసి తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి. మల్లేష్ డిమాండ్ చేశారు. సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సుందరయ్య భవన్ నుంచి ఐబీ వరకు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల కమిషన్ ఓట్ల తొలగింపునకు పాల్పడటం అన్యాయమని విమర్శించారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం, సీఈసీ తొలగింపు జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.



సాయిలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. నరసింహులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా న్యూస్ నెట్‌వర్క్
నిజం.. సమాజం.. ప్రజా కోసం.. తెలుగు దినపత్రిక

కుషాయిగూడ డివిజన్ లో మొత్తం ప్రతిపాదిత నిధులు : రూ3 కోట్ల 94 లక్షలు

ప్రజా మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట

పలు కాలనీల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్ ప్రతినిధి కె శివ కుమార్ అక్టోబర్ 12 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్):
ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కుషాయిగూడ డివిజన్ లో వివిధ కాలనీల్లో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలు కాలనీల్లో చేపట్టనున్న అభివృద్ధి పనుల వివరాలు, వాటికి కేటాయించిన నిధులు .వైష్ణవి ఎనక్లేవ్ , రూ36 లక్షలు . ఆదర్శ్ నగర్ , రూ20 లక్షలు. చక్రిపురం , రూ22 లక్షలు. లక్ష్మీనరసింహ కాలనీ , రూ26 లక్షలు. కుషాయిగూడ గ్రామం , రూ30 లక్షలు. భారత్ నగర్ , రూ29.70 లక్షలు. ధోబీఘాట్ , రూ19.80 లక్షలు. హనుమాన్ నగర్ , రూ17 లక్షలు. శివ సాయి నగర్ , రూ42 లక్షలు. మారుతి నగర్ , రూ25 లక్షలు. నాగార్జున నగర్ , రూ35 లక్షలు. సోనియా గాంధీ నగర్ , ఆర్‌సీసీ పైప్‌లైన్ పనులకు రూ25 లక్షలు. శ్రీనివాస్ ఎనక్లేవ్ . రూ40 లక్షలు. ఇందిరా నగర్ , యూజీడీ పనులకు రూ27.50 లక్షలు ఈ అభివృద్ధి పనుల ద్వారా స్థానిక ప్రజలకు సౌకర్యవంతమైన జీవన పరిస్థితులు అందుబాటులోకి రానున్నాయి. ముఖ్యంగా డ్రైనేజీ సమస్యల పరిష్కారం, మురుగునీటి పారుదల వ్యవస్థ మెరుగుదల, పైప్‌లైన్ సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరనుంది. ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





ఖాకీ యూనిఫామ్‌లో పాల్గొన్న 86 ఆటో స్టాండ్స్ రథసారథులు...

విశాఖపట్నం,గాజువాక, అక్టోబర్ 12: ప్రజా న్యూస్ నెట్‌వర్క్, విశాఖపట్నం స్టాఫ్ రిపోర్టర్ , పీ.ఎం. నాయుడు.

ప్రజలకు న్యాయ సేవలు, మధ్యవర్తిత్వం ద్వారా వివాదాల పరిష్కారంపై అవగాహన కల్పించే లక్ష్యంతో గాజువాక మండల న్యాయ సేవల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జగ్గు జంక్షన్‌లోని క్లబ్ కమ్యూనిటీ హాల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల న్యాయ సేవల కమిటీ చైర్మన్, 13వ అదనపు జిల్లా & సెషన్స్ న్యాయమూర్తి శ్రీ ఎస్.ఎం. ఫణి కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
'మధ్యవర్తిత్వం ద్వారా దేశం కోసం 3.0' ప్రచార కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ సదస్సులో వివాదాలను పరస్పర చర్చలు, మధ్యవర్తిత్వం ద్వారా సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునే విధానంపై అవగాహన కల్పించారు. న్యాయ సేవల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో గాజువాక 86 ఆటో స్టాండ్స్ కుటుంబానికి చెందిన రథసారథులు ఖాకీ యూనిఫామ్ ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి తమ వంతు సహకారం అందించారు. ఈ సందర్భంగా 86 ఆటో స్టాండ్స్ వ్యవస్థాపకులు గొలగాని నాయుడు మాట్లాడుతూ, ప్రజలకు ఉపయోగపడే న్యాయ అవగాహన కార్యక్రమాల్లో ఆటో డ్రైవర్లు భాగస్వాములు కావడం సంతోషకరమని తెలిపారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలకు తమ యూనియన్ ఎల్లప్పుడూ సహకరిస్తుందని పేర్కొన్నారు.





ఎల్కతుర్తి మండలంలో ముగ్గురు బీఆర్ఎస్ నాయకుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్







ఎల్కతుర్తి, అక్టోబర్ 12 ప్రజా న్యూస్ నెట్‌వర్క్, రిపోర్టర్ బొంకూరి కార్తీక్:

ఎల్కతుర్తి మండలంలో ఇటీవల మరణించిన ముగ్గురు బీఆర్ఎస్ నాయకుల కుటుంబాలను హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు శ్రీ వొడితల సతీష్ కుమార్ గారు పరామర్శించారు. ఎల్కతుర్తి గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీ జంగం రాజు , శ్రీ సూరవరం వేమారెడ్డి వీరనారాయణపూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీ చదిరం రమేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ నేపథ్యంలో వారి స్వగృహాలకు వెళ్లి, మృతుల చిత్రపటాలకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.
వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ వారి కుటుంబాలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్, తంగేడ మహేందర్, గొల్లే మహేందర్, శేషగిరి, కడారి రాజు, కుర్ర సాంబమూర్తి గౌడ్, సాతూరి శంకర్ చదిరం నాగేశ్వర్, శ్రీనివాస్, జూపాక జడ్సన్ కోరే రాజ్ కుమార్, మండల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులను పట్టించుకోకుండా సీఎం, మంత్రులు ఢిల్లీ పర్యటనలా?

: చింతా ప్రభాకర్

- లిక్కర్ కంపెనీలకు నీటి సరఫరాపై శ్రద్ధ.. - రైతులకు సాగునీరు అందించడంలో నిర్లక్ష్యం

(సంగారెడ్డి మండలం) అక్టోబర్ 12 ప్రజా న్యూస్ నెట్‌వర్క్ ప్రతినిధి సంతోష్ కుమార్..

రాష్ట్రంలో రైతులు సాగునీరు, విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ఢిల్లీ పర్యటనలకు ప్రాధాన్యత ఇవ్వడం సరికాదని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ విమర్శించారు. రైతుల సమస్యలను పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు.

రైతులు నీటి కోసం ఇబ్బందులు పడుతుంటే బీర్, లిక్కర్ కంపెనీలకు నీటి సరఫరాపై ప్రభుత్వం శ్రద్ధ చూపడం ఏమిటని ప్రశ్నించారు. సింగూరు జలాలను తాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలని, రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.
వ్యవసాయానికి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, రైతుల సమస్యలపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమాలను చివరి నిమిషంలో రద్దు చేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. రాజకీయ పర్యటనలను పక్కనపెట్టి రైతుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని చింతా ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




సెంట్రల్ పార్క్ సమస్యలపై అసోసియేషన్ వినతిపత్రం

- పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి..

- నిధులు విడుదల చేయాలి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 12 ప్రజా న్యూస్ నెట్‌వర్క్..
కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సెంట్రల్ పార్క్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సెంట్రల్ పార్క్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. కాలనీలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయడంతో పాటు, అవసరమైన నిధులను వెంటనే విడుదల చేసి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.గత పాలనలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?గత పాలనలో కాలనీ అభివృద్ధి కోసం పలు హామీలు ఇచ్చినప్పటికీ, వాటిలో అనేక పనులు పూర్తికాలేదని అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. గతంలో మున్సిపాలిటీ ద్వారా మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులను నిర్లక్ష్యం చేయడం వల్ల కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలనలో మంజూరైన నిధులు, పెండింగ్ పనుల వివరాలను పరిశీలించి, హామీ ఇచ్చిన అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయాలని కోరారు.
డ్రైనేజీ సమస్యతో ప్రజలకు ఇబ్బందులుకాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక మురుగునీరు పొంగిపొర్లుతోందని, కొన్ని ప్రాంతాల్లో మురుగునీరు మంచినీటి పైపులైన్లలో కలిసే ప్రమాదం ఉందని అసోసియేషన్ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించి, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని అధికారులను కోరారు.
అధ్వానంగా రోడ్లు.. దోమలతో ఇక్కట్లు
కాలనీలో రోడ్ల పరిస్థితి సరిగా లేకపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పలు ప్రాంతాల్లో దోమల సమస్య పెరిగిందని తెలిపారు. రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ పనులు, పారిశుద్ధ్య నిర్వహణతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆరోగ్యం, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.
నిధులు విడుదల చేసి పెండింగ్ పనులు పూర్తి చేయాలిగతంలో మంజూరైన నిధులు, ఇచ్చిన హామీలకు అనుగుణంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రస్తుత మున్సిపల్ పాలకవర్గం దృష్టి సారించాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం తదితర సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ పార్క్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు జమ్మి దేవేందర్, కె. వెంకట నారాయణ, సత్యమ్మ, శ్రీనివాస రెడ్డి, చొక్కా రావు, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు. కాలనీ సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించి, అభివృద్ధి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సెంట్రల్ పార్క్ నివాసితులు కోరుతున్నారు.





త్రిపురారంలో రోడ్డుపై బైఠాయించిన రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు

సాగర్ జలాశయంలో నీరున్నా సాగునీరు అందడం లేదని నోముల భగత్ విమర్శలు

త్రిపురారం మండలం, అక్టోబర్ 12, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, మండల రిపోర్టర్ గాసిరాం:
త్రిపురారం మండల కేంద్రంలో వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించాలని డిమాండ్ చేస్తూ రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడుతూ సాగర్ ఎడమ కాలువకు నీరు విడుదల చేయడం లేదని, బోర్లు, బావుల కింద సాగు చేస్తున్న రైతులకు రోజుకు ఐదారు గంటలే విద్యుత్ అందుతోందని విమర్శించారు. సాగర్ జలాశయంలో నీరున్నా సాగునీరు అందకపోవడం రైతులకు అన్యాయమని పేర్కొన్నారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



కోర్టు వాయిదాలకు డుమ్మా.. హత్య కేసు నిందితుడి అరెస్ట్

నాయనమ్మ హత్య కేసులో నిందితుడిపై ఎన్‌బీడబ్ల్యూ అమలు

కోర్టులో హాజరు.. 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్

నేరేడుచర్ల మండలం, అక్టోబర్ 12, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, జిల్లా ప్రతినిధి షేక్.అబ్దుల్ రజాక్ :
నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులో నిందితుడిగా ఉన్న షేక్ సలీం పాషా (42)ను పోలీసులు అరెస్ట్ చేశారు. నాయనమ్మ హత్య కేసులో రిమాండ్ అనంతరం బెయిల్‌పై విడుదలైన అతడు కోర్టు వాయిదాలకు హాజరుకాకపోవడంతో హుజూర్‌నగర్ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. దీంతో నేరేడుచర్ల పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపరిచారు. న్యాయమూర్తి 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించడంతో హుజూర్‌నగర్ సబ్‌జైలుకు తరలించారు. కోర్టు వాయిదాలకు హాజరుకావాలని, చట్ట ప్రక్రియను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని సీఐ చరమందరాజు తెలిపారు.

